అమృత్‌కిరణ్ కథలపోటీలో కన్సొలేషన్ బహుమతి పొందిన కథ (250/-)

# నేనే గెలిచాను నాన్నా...

-టి.ఆర్. శ్రీనివాస ప్రసాద్

'నమస్కారం బాబూ...'

నా పక్క సీట్లోని నరసింహం ఆ మాటలకు పెద్దగా పట్టించుకున్నట్టు కనబడలేదు గానీ, బాగా ఎరిగున్న స్వరంలా అనిపించడంతో అటువైపు తిరిగి చూశాను.

నలిగిపోయిన చొక్కా, చేతిలో కర్రకుబదులు గొడుగూ, మొహంలో వార్ధక్యంతో కూడిన ముడతలు మినహా ఆయనలో చెప్పుకోదగ్గ మార్పులేం లేకపోవడంతో సులభంగానే గుర్తుపట్టగలిగాను.

ఆయన కేశవమూర్తి. మెట్రిక్‌లో మా లెక్కల మాస్టారు.

నరసింహం నుంచీ ఏ విధమైన బదులూ రాకపోవడంతో మళ్ళీ ఆయనే మొదలుపెట్టాడు.

"నా పేరు కేశవమూర్తి బాబూ, రిటైర్డు టీచర్ని. నా ప్రావిడెంటు ఫండూ, గ్రాట్యుటీలు శాంక్షన్ చేయాలి. వాటిని గురించి అడగటానికి వచ్చాను."

నరసింహంలో అప్పటికీ చలనం కలిగినట్టుంది. రాస్తోన్న ఫైలును మడిచి, మరో ఫైలు అందుకుంటూ తాపీగా అన్నాడు.

'లేదు మాస్టారూ, ఇంకా శాంక్షన్ చేయలేదు. సీనియారిటీ ప్రకారం మీకు ముందు చాలా మందున్నారు. అయినా ఆ విషయం మీకు ఇప్పటికే చాలాసార్లు చెప్పానుగదా...' విసుగు మిళితం చేసి 'ఇక మీరు వెళ్ళొచ్చు...' అనే భావం ధ్వనించేలా...

చూస్తోన్న నాకు చాలా బాధేసింది. శాంక్షన్ చేయదలచుకుంటే సీనియారిటీ ఓ లెక్కలోనిది కాదు. అసలలాటి సీనియర్లు కూడా ఎవరూ లేరు.

దానికి అర్ధమేమిటో నాకూ, మా ఆఫీసులోని స్టాఫందరికీ తెలుసు. చివరకు మాస్టారికీ తెలుసు

మాస్టారి స్థానంలో మరెవరైనా ఉండి ఉంటే నేను తప్పకుండా సాయపడేవాడినేమోగానీ, ఒకప్పుడు ఆయనచేత పొందిన అవమానానికి ప్రతిఫలంగా వీలైనంత కాలం ఆయనను ఇలాగే తిప్పించి బాధపెట్టాలని మరొక్కసారి దృఢంగా నిర్ణయించుకున్నాను.

మరో నిముషం దాకా అక్కడే నిలబడి చూసి తర్వాత చేతిలోని గొడుగు భుజం క్రింద మడిచి పెట్టుకుని భారంగా ఆయన ఆఫీసు వరండా దాటుతూంటే మరొక్కసారి నా బాల్యం గుర్తుకొచ్చింది.

బాల్యమంటే రాత్రి వర్షాన తడిచి ఉదయపు లేతెండకు విచ్చుకున్న మందారాలలాటి తీపి అనుభూతు



లు పరిమళం కాదు.

వడగళ్ళవానకు చితికి చితికి మొగ్గలోనే తన అస్థిత్వాన్ని పోగొట్టుకున్న చేదుఅనుభవాల సారం.


ఎత్తుగా ఉన్న చెరువుగట్టు మీదనుంచీ గుబురుగా ఉన్న నేరేడు చెట్లు, సీమచింతకాయల చెట్ల పక్కన భుజాన సంచీ వేలాడేసుకుని రెడ్డిగారి కొబ్బరి తోటనీ, నాగులప్ప దేవుళ్ళనీ దాటుకునిపోతే దూరంగా కనిపించే పెచ్చులూడిపోయిన శిథిలావస్థ లోని భవనం.

ఆవరణలో నాలుగైదు వేప చెట్లు, ఆరునుంచి ఎనిమిది దాకా పిల్లలకు అక్కడే క్లాసులు జరుగుతాయి.

ఆఫీసు రూం దాటి ఎడమవైపు తిరిగితే తొమ్మిదీ, పది తరగతులు. విరిగిపోయిన బల్లలు, చెదపట్టిన కిటికీలు, లేచిపోయిన పెంకుల నుంచి ధారాళంగాపడే వెలుతురూ... వేసవి సెలవులే కాదు,



## పరిచయం



పేరు : ఐ.ఆర్.శ్రీనివాస ప్రసాద్

చదువు : పాలిటెక్నిక్ (మెకానికల్)

ఉద్యోగం : సూపర్‌వైజర్ (ఓ ప్రయివేట్ కంపెనీలో)

రాయడం కన్నా చదవటం ఎక్కువ ఇష్టం. మధురాంతకం, కాళీపట్నం, వసుంధర గార్ల కథలు, తిలక్, శ్రీ శ్రీ, సుమన శ్రీ గార్ల కవితలు ఎంతో ఇష్టం.

నా కథలూ, కవితలూ వివిధ పత్రికల్లో ప్రచురితమైనవి.

నేను రాసిన ప్రతి కథను ఎంతో విశ్లేషించి, అభిప్రాయాలను నిర్మొహమాటంగా తెలియజెప్పే మిత్రుడు రాముకు, కన్సోలేషన్ బహుమతి ఇచ్చి భుజం తట్టి ప్రోత్సహించిన 'అమృత్‌కిరణ్' ఎడిటర్ గారికి కృతజ్ఞతలు.

-టి.ఆర్.శ్రీనివాసప్రసాద్
6/39, చౌడేశ్వరీ టెంపుల్ స్ట్రీట్,
కెలమంగళం - 635 113,
ధర్మపురి జిల్లా - తమిళనాడు.

వర్షాకాలంలో కూడా చాలావరకు సెలవులేమరి.

మార్నింగ్ ఇంటర్వెల్ తర్వాత మూడో పీరియడ్‌లో క్లాసులోకి అడుగు పెట్టేవాడాయన. కేశవమూర్తి మాస్టారు నడుస్తూంటే పులి అడుగుల శబ్దం.

క్రమశిక్షణ గురించి ఆయనకన్నా ఆయన బెత్తానికి ఎక్కువ తెలుసు..

'అబ్బాయిలూ...' గొంతుసవరించుకుని ఆగాడాయన. 'మరో నెల్రోజుల్లో మీకు పరీక్షలు కాబట్టి రేపు మీకో టెస్టు పెడతాను. అందులో పాసు మార్కులు రానివారు పదిరూపాయలు ఫైను కట్టాలి. ఫైన్ కట్టమని ఎందుకన్నానంటే అది కట్టాలన్న భయంతోనైనా మీరు బాగా ప్రిపేరవుతారని నమ్మకం నాకు. అర్థమైందా...'

'అయింది సార్...' మేమంతా ముక్తకంఠంతో అరిచాము.

మొదటినుంచి లెక్కలు నా అభిమాన సబ్జెక్ట్. మాస్టారి దగ్గర ట్యూషన్ కెళ్ళక పోయినప్పటికీ నేను లెక్కలు బాగా చేయగలను.

కొన్ని సంఘటనలు మనిషి జీవితంపై బలమైన ముద్ర వేస్తాయి. అదీ చిన్నతనంలో జరిగిన సంఘటనలు మనిషి ఓ పట్టాన మరిచిపోలేడు.

టెస్టు జరిగిన రెండ్రోజులకు పేపర్లతో క్లాసులోకి అడుగు పెట్టాడు కేశవమూర్తి మాస్టారు.

ఎప్పటిలాగే ఆయన కళ్ళు ఎర్రగా చింత నిప్పుల్లా ఉన్నాయి.

'ఇప్పుడు నేను కొందరి పేర్లు చదువుతాను వారు మాత్రం దయచేసి నిలబడండి. మొదటిది అహమ్మద్...'

కించిత్ ఆశ్చర్యం. దాన్ని వెన్నంటిన భయం! నేను నిలబడ్డాను. మాస్టారు నా దగ్గిర కొచ్చారు. పేపర్ తీసి నా మొహమ్మీద విసిరికొట్టి

'ఏరా వెధవా, ఇవి మార్కులట్రా ఈ దౌర్భాగ్యపు మార్కులు వస్తూ చదవటం కన్నా చెట్ల మ్మట గొడ్లుమేపుకు తిరగకూడదురా దౌర్భాగ్యుడా...'

ఆయన బెత్తం నా వీపు మీద, భుజం మీద నాట్యం చేస్తూంటే అచేతనంగా నిలబడిపోయి మాస్టారు వెనక్కు తిరిగింతర్వాత పేపర్ అందుకుని చూశాను.

అరవై మార్కులు. పేపర్ వెనక్కు తిప్పి చూస్తే నేను రాసినందులో సగం మాత్రమే ఉంది. మిగిలిన సగం ఎక్కడపోయిందో తెలీదు.

స్కూలు నుంచీ తిరిగొచ్చేటప్పుడు ప్రకాశం చెప్పాడు.

'ఒరే అహమ్మద్, నిన్న మాస్టారు పేపర్లు దిద్దుతూండగా చూశాన్రా. మాస్టారు నువ్వు రాసిన ఆన్సర్ పేపర్లలో మొదటిరెండు పేపర్లు ఉంచి మిగిలినవి చించి పారేశారు. నువ్వేమో ఆయన దగ్గిర ట్యూషన్‌కు రాకుండా ఇంట్లోనే చదువుకుంటున్నావ్ గదా, అందుకని కోపం కాబోలు.. అయినా ఈ సంగతి ఎవరి దగ్గిరా చెప్పకురా మళ్ళీ నేను దెబ్బలు తినాల్సి వస్తుంది. మరి నే వస్తా ట్యూషన్‌కు టైమైంది.'

దీని గురించి ఆలోచిస్తూ ఇంటికి చేరుకునే

సరికి చీకటిపడింది.

నాన్న ఇంటిముందే కూర్చుని వెదురు బద్ద లు అల్లుతున్నాడు. నిశీథివెలుగులో ఆయన చేతివేళ్ళ మధ్య కదిలే వెదురు బద్దలు అలల కద లికను స్ఫురింప చేస్తున్నాయి.

అక్క రజియా అంతదాకా అల్లిన బుట్టలను వరుసగా పేర్చిపెడు తోంది. వారానికోసారి వీటినన్నిటినీ పక్కనున్న టౌనుకు తీసుకెళ్ళి అక్కడ దళారీల కమ్మి డబ్బు తెచ్చుకోవాలి. అక్కడ ఎంత ఇస్తారో తెలీదుగానీ నాన్న మాత్రం చాలాసార్లు పక్క నున్న కరీంతాతతో దీనివల్ల తనకేం గిట్టుబాటు లేదనీ, చిన్నప్పట్నుంచీ ఇందులోనే పడి తిరగటం వల్ల లాభంలేకపోయినా దీన్నే నమ్ము కోవాల్సి వస్తూందని చెప్పుకోవడం విన్నాడు.

'ఏవిటి భయ్యా ఆలోచిస్తున్నావ్...' తల తిప్పి చూశాడు.

నాన్న నా వైపే చూస్తున్నాడు. సగంపైగా నెరసిన గెడ్డం, భుజం దగ్గిర చిరుగు పడ్డ బనీను... ఇక ఆ పరిస్థితుల్లో పదిరూపాయల పైను లేందే క్లాసుకు రానివ్వ రని చెప్పలేకపోయాను.

నాన్న భుజం మీద చేతులు వేసి-

'రేపట్నుంచీ స్కూలు కెళ్ళను నాన్నా, పరీక్ష లు దగ్గిర పడ్తున్నాయి గదా ఇంటిదగ్గరే ఉండి చదువు కుంటాను...' అన్నాను.

నాన్న మొదట్లో అభ్యంతర పెట్టినా తర్వాత నా మొండిపట్టు చూసి ఊరుకుండిపోయాడు. రజియా మాత్రం భలే సంబర పడిపోయింది. నేను ఇంట్లో ఉండి నాన్నకు సాయంగా ఉంటే తనకు కాస్త వెసులుబాటుగా ఉంటుంది మరి.

సరో వారం రోజుల తర్వాత ప్రకాశం పరుగెత్తు కొచ్చాడు.

'ఫీజు కట్టడానికి రేపే తేదీనట్రా... నువ్వెలాగైనా రేపు ఫీజు కట్టెయ్యాలి. ఆనక ఫీజు కట్టినా కట్టించు కోరట. ఇన్నాళ్ళూ నువ్వు క్లాసు కొస్తావని ఆగాను. మరేమో నువ్వు రాకపోతే ఈ సంగతి చెబుదామని వచ్చాను...' అని వెళ్ళిపోయాడు.

మర్నాడు నాన్నతో కలిసి స్కూలు కెళ్ళాను. క్లాసులోకెళ్తుంటే పెద్దపులి గుహలో అడుగుపెడ్తూన్న భయం.

బోర్డుమీద లెక్కలు రాస్తున్న మాస్టారు క్లాసు లోకి నీడ పడటంతో గుమ్మం వైపు తిరిగి చూశారు. ముందుగా నాన్న... ఆయన వెనకాల నక్కి నిలబడ్డ నేను.

నాన్న మాస్టారి దగ్గిరకెళ్ళి వంగి నిల బడ్డారు. చేత్తో నావైపు చూపిస్తూ-

'వీడు మా అబ్బాయండి. పరీక్షకేదో డబ్బు కట్టాలంటే వచ్చాను..' అని సంచీలోని డబ్బులు టేబిల్ మీద గుమ్మరించాడు.

అన్నీ చిల్లరనాణేలు. సెలవురోజుల్లో నేను నాన్న దగ్గిరే ఉండి సాయం చేసినందుకు ఆయన దగ్గిర్నుంచి పొందిన 'ఇనాం' డబ్బులు.

మాస్టారు నెమ్మదిగా ఆ డబ్బు వంకా నాన్న వంకా చూసి నవ్వాడు.

'ఏమిటోయ్. మొన్న పదిరూపాయలు పైను కట్టమంటే మీవాడు అడ్రస్‌లేకుండా పోయాడు. ఈ రోజు ఫీజు కట్టడాని కేమో ఇద్దరూ చిల్లర డబ్బుల్తో వేంచేశారు. అయినా ఏ సెంటర్లో బిచ్చమెత్తుకున్నారేమిటీ, అన్నీ పది పైసలే ఉన్నాయ్...'

క్లాసులో ఉప్పెన విరుచుకు పడ్డట్టుగా నవ్వులు. మాస్టారుగారికి అప్పటికి సంతృప్తి కలిగి నట్టుంది. విషపు నవ్వు నవ్వుతూ

'వెళ్ళు వాటన్నిటినీ తీసుకెళ్ళి అక్కడ చివర్లో క్లర్కుంటాడు అతని దగ్గిరివ్వు. ఓ పావలానో అర్ధణానో తక్కువున్నా ఫర్లేదులే అతడు సర్దుకుంటాడు...' అన్నాడు.

ఫీజు కట్టి ఇంటికెళ్ళేంతర్వాత కూడా మేమిద్దరం ఏమీ మాట్లాడుకోలేక పోయాం. డబ్బు, బలం, అధికారం ఎదుటి మనిషి బలహీనతల మీద ఎంతగా ఆడుకుంటాయో మొదటిసారిగా తెలిసింది నాకు.

ఆ తర్వాత నా ధ్యేయం మారిపోయింది. ఏదో చదవటం కాక చదువులోనే లీనమవడానికి ప్రయత్నించేవాణ్ణి. ఇంటర్ చదువుతుండగా నాన్న మరణం. ఆయన ఉండగానే రజియాకు పెళ్ళి అయి వెళ్ళిపోయింది. ఆయన పోయినందుకు బాధ తప్ప భవిష్యత్తు గురించి బెంగపడలేదు. అప్పటికే ఓ వెల్డింగ్ షాప్‌లో పార్టుటైం ఉద్యోగానికి కుదిరాను.

పగలు కాలేజీ, ఒంటరితనపు సాయంత్రాలు,



దొంగ

"దొంగ..దొంగ"

"ఎక్కడ...ఎక్కడ"

"అదిగో...ఆ సినిమా పోస్టర్ మీదున్న సినిమా పేరయ్యా బాబూ!

-చుక్కల గోపిచందర్
మహబూబాబాద్




కె.శ్రీనివాసులు,ఇ.నం.20-375, వెంకన్న వీధి, ఆదోని-518 301.

కొవ్వొత్తి వెలుగులో రూపుదిద్దుకునే ఆశ యాలు.. డిగ్రీ చేతబట్టుకుని ఎక్కువ తిరగనవసరం లేకుండానే ఉద్యోగం సంపాదించుకోగలిగాను స్వయం ప్రతిభతో. జి.పి.ఎఫ్ ఆఫీసులో క్లర్కు పోస్టు. ఆ తర్వాత మళ్ళీ ఇన్నాళ్ళకు ఇన్నేళ్ళ తర్వాత మాస్టారిని చూడటం.

ఆలోచనలతో ఇంటిదారి పట్టాను.

'హలో అహమ్మద్...' భుజం మీద చేయి పడేసరికి తుళ్ళిపడి వెనక్కుతిరిగి చూస్తే, ప్రకాశం చిన్నప్పటి నా స్నేహి తుడు.

'దెయ్యం పట్టినట్టు అలా చూస్తావేరా బాబూ, నేనూ ప్రకాశాన్ని...' నవ్వుతూ అంటూంటే నాకూ నవ్వొచ్చింది.

పావుగంట తర్వాత హోటల్లో కాఫీ ముగించి సిగరెట్ వెలిగిస్తూ అడిగాను 'ఏవిట్రా విశేషాలు? ఇప్పుడేం చేస్తున్నావ్?'

'చెయ్యడానికేముందిరా ఉద్యోగం దొరక లేదు. ఊళ్ళో ఉన్న పొలమంతా అమ్మేసి బెంగుళూరు లో కంప్యూటర్ల బిజినెస్ స్టార్ట్ చేశాను. లాభాలు అవీ బాగానే ఉన్నాయనుకో... అన్నట్టు నీకు కేశవమూర్తి మాస్టారు జ్ఞాపకమున్నాడట్రా... అదే మనకు లెక్కల సబ్జెక్ట్ తీసుకునేవాడు...'

నా మొహం మ్లానమైంది. ఆవేశాన్ని కంట్రోల్ చేసుకుంటూ 'తెలుసు... తెలియకేం. బాగా తెలుసు...' అన్నాను.

'నేనిప్పుడు ఆయన కూతురు శ్రీలక్ష్మి లేదూ, దాన్ని పెళ్ళి చేసుకున్నా. కట్నం డబ్బులు కాస్త బాకీ ఉంటేను అడగటానికి వచ్చాను. అదీ సంగతి ఈ ఊరికి రావటం....'

డబ్బులు ఇచ్చాడా?'

'ఎక్కడ ఇవ్వటం రా వాడి మొహం. ప్రావి డంట్ ఫండూ అవీ శాంక్షన్ కాలేదంటాడు. ఇంకా ఇద్దరు కూతుళ్ళు, ఓ కొడుకూ ఉన్నారంటాడు. వాళ్ళ భవిష్యత్తు సంగతేవిటని సుత్తికొడతాడు. వీటన్నిటినీ చూసి ఆఖరు సారిగా నేనూ చెప్పేశాను...'

'ఏమని చెప్పావు?'

'ఇదే ఆఖరుసారి ఇంటికి రావటమని. వచ్చేనెలలోగా డబ్బులివ్వకపోతే కూతురిని పర్మ నెంటుగా ఇంట్లోనే ఉంచుకోవాల్సి ఉంటుందని చెప్పేశాను. కాళ్ళమీద పడి బ్రతిమాలాడనుకో అయినా నేను కరగ లేదు. ఈ టైమ్‌లోనే మనం నిగ్రహం చూపాలి బ్రదర్. కాస్త తలవంచేమా అసలుకే మోసం వస్తుంది మరి... అన్నట్టు నువ్వేం చేస్తున్నావ్...?'

నేను మాట్లాడలేదు. ఆలోచిస్తున్నాను. కేశవ మూర్తిని బాధపెట్టడం నా ధ్యేయమని అనుకున్నప్పటికీ ఈ సంఘటన నాకు సంతోషాన్ని కలిగించలేదు. మనసంతా



తండ్రి: అలా చిటికెన వ్రేలితో గోవర్ధనగిరి నెత్తి గోవుల్నీ గోపాలురనీ కాపాడాడు చిన్ని కృష్ణుడు.

కొడుకు: అంతా అబద్ధం! అంత గొప్ప ఘనకార్యము చేసినపుడు మరి గిన్నిస్‌బుక్‌లో అతడి పేరుపడలేదే?

తండ్రి: ఆ???

-డి.శ్రీధర్
పోస్టు: కొండాపురం
రాయద్రి- తాలూకా
అనంతపురం.

కలచివేసినట్టయింది. నానుంచి జవాబు రాకపోయేసరికి 'మరి నే వస్తారా, మరో అరగంటలేటయితే ఈ రోజు ట్రెయిన్ మిస్ అవుతుంది...' అని వెళ్ళిపోయాడు ప్రకాశం.

ప్రకాశం చదువుకున్నవాడు. డబ్బు కేవిధ మైన ఇబ్బందిలేదని అతన్ని చూస్తూనే తెలుస్తోంది. నిజానికతడి కిప్పుడు 'మామగారి'వ్వబోయే బాకీ 'కట్నం' డబ్బులు అవసరం లేదు. అయినా అతడు దాన్ని వదులుకోడు. తనకు రావాల్సిన డబ్బులు రాబట్టుకోవ టం హక్కుగా భావిస్తాడు. బాధాకరమైన సంగతేవిటంటే ఒకప్పుడతడు మాస్టారి ప్రియశిష్యుడు.

చిన్నప్పుడు పిల్లల్ని గడగడలాడించిన మాస్టారు ఇప్పుడు తనకూతురి భవిష్యత్తు కోసం అల్లుడి కాళ్ళు పట్టుకునే స్థితికి దిగజారిపోయాడు.

నాకు ఓ సత్యం స్ఫురించింది. చిన్నప్పుడు నేనను కున్నట్టు డబ్బు, బలం, అధికారం ఇవేవీ మనిషి విలువను పెంచవు. ఒకవేళ పెరిగినా అది కేవలం తాత్కాలికమే.

మనిషి విలువ పెరగాలంటే మనిషి కొన్ని నియమాలకు కట్టుబడి తీరాలి. దానివల్ల మనిషి అన్ని సమయాల్లోనూ గెలుపొందక పోవచ్చునేమోగానీ దానికి మించిన ఆత్మసంతృప్తి తప్పకుండా కలుగు తుంది.

రెండ్రోజుల తర్వాత మాస్టారు ఆఫీసు కొచ్చే సరికి ఆయనకు సంబంధించిన కాగితాలన్నీ టినీ రెడీ చేసి ఆయన చేతిలో ఉంచి కృతజ్ఞతతో తడిచిన కళ్ళతో ఆయన నమస్కరిస్తూంటే నాక్కూడా ఎందుకో కళ్ళు చెమర్చాయి.

కేవలం నీతివల్ల ఆయన సమస్యకు పరి ష్కారం దొరకదని తెలుసు. ఒక్క కూతురి పెళ్ళి తోటే వ్యక్తిత్వాన్ని పోగొట్టుకున్న మాస్టారూ, నా చదువు కోసం అభిమానాన్ని తాకట్టు పెట్టిన నాన్నా, ప్రభుత్వం శాంక్షన్ చేసిన లోన్లు పొందటానికి బ్యాంకుల చుట్టూ తిరుగుతూ వారి చేత చీదరించుకోబడే బీదరైతులూ, మోసపోవటం కూడా జీవితంలో భాగంగా భావించి బరువుగా బెదురుగా బ్రతుకునీడ్చే వేలాది గిరిజను లూ... వీళ్ళందరి నడుమా స్వార్థాన్ని, 'ఈగో'ని కాస్తంత బయటకు నెట్టి నేనుచేసిన చిన్న 'మంచిపనికి' నాన్న మొహం నవ్వుతూన్నట్లు అనిపిస్తే గర్వంగా అను కున్నాను.

'నేనే గెలిచాను నాన్నా...'

★



## మారని పూజ

హాలీవుడ్‌లానే బాలీవుడ్‌తారలు కూడా (ఆడ - మగ అందరూ) సిగరెట్లు తాగడం, మందుకొట్టడం లాంటి విషయాల్లో తీసిపోరు. అందులోనూ ఈ మధ్య వస్తున్న కుర్రహీరోయిన్‌ల సంగతయితే వేరే చెప్పనవసరమే లేదు. పొగబండిలా సిగరెట్లు కాల్చిపారేస్తూ ఊదేసే పూజాభట్ ఆ మధ్య ఈ సిగరెట్ల అలవాటు మానేస్తున్నట్లు ప్రకటించింది. అందరూ ఆ మాట విని ఆశ్చర్యంలోంచి ఇంకా తేరుకోకముందే తాజాగా తిరిగి 'పొగ తాగడం' మొదలెట్టేసింది పూజాభట్. ఏవైనా నిర్ణయాలు తీసు కోవాలంటే ఖచ్చితంగా అమలు చేయగల్గాలి. అలా అమలు చేయగల కమల్ సదానా (పూజామాజీ బాయ్‌ఫ్రెండ్)ని పూజ సలహా అడగడం మంచిదేమో అంటున్నారు సినీ జనాలు.

-మౌర్య